నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, జనవరి 6: మంచిర్యాల పట్టణం పాతమంచిర్యాలలోని 132కేవీ సబ్‌స్టేషన్ దగ్గర లైన్‌వర్క్ జరుగుతున్నందున ఈ నెల 7న ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ మంచిర్యాల ఏడీఈ రేగుంట స్వామి తెలిపారు. విద్యుత్‌లైన్ పనుల కారణంగా ఏసీసీ సబ్‌స్టేషన్, రాజీవ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ తీగలు సరిచేయించాలి

కోటపల్లి, జనవరి 6 : కోటపల్లి మండలంలోని బోరంపల్లిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేయించాలని తహసీల్దార్ మహేంద్రనాథ్‌కు సర్పంచ్ బైరి రాజాగౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఇండ్లపై నుంచి పక్క నుంచి విద్యుత్ తీగలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో ఉప సర్పంచ్ దుర్గం కుబేర్, గ్రామస్తులు దుర్గం కృష్ణదాస్, దుర్గం ప్రదీప్, గోమాల రాజ సమ్మయ్య, సారయ్య గ్రామస్తులు ఉన్నారు.

జూనియర్ లెక్చరర్ల కమిటీ ఎన్నిక

చెన్నూర్, జనవరి 6: తెలంగాణ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా కమిటీని చెన్నూర్‌లో శనివారం ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్ అనిల్, అధ్యక్షుడిగా ఎస్ రమేశ్, ఉపాధ్యక్షుడిగా అల్లం దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా బీ శ్రీకాంత్, మహిళ కార్యదర్శిగా జీ కవిత, సహాయ కార్యదర్శిగా డీ సత్తయ్య, కోశాధికారిగా పీ స్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏ మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుర్రి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, జనవరి 6: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులతో జరిగిన సమీక్షా సమావేశానికి చెన్నూర్ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక వాహనాల్లో సమీక్షా సమావేశానికి తరలివెళ్లారు. ఈ సమావేశానికి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, వేల్పుల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, కొండపర్తి వెంకటరాజం, గర్రెపల్లి వెంకటనర్సయ్య, వేముల మహేందర్ ఉన్నారు.

చెన్నూర్ నుంచి హాజరైన నాయకులు

మందమర్రి నుంచి హాజరైన నాయకులు

మందమర్రి నుంచి..

మందమర్రి, జనవరి 6: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశానికి మందమర్రి పట్టణానికి చెందిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్, కిరణ్, రావ వేణు, కనకం రవీందర్, పల్లె నర్సింగ్, ఎండీ ఇమ్రోజ్ తదితరులున్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 6 : మండలం నుంచి తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, దేవాపూర్ ఓసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, నాయకులు అగ్గి సత్తయ్య, అట్టెపల్లి శ్రీనివాస్, గడ్డం పురుషోత్తం, వడ్లూరి మల్లేశ్, బండెల ప్రేంకుమార్, అక్కెపల్లి బుగ్గ రాజు, దండవేణి చందు తదితరులున్నారు.

దుబ్బగూడెం ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధికి కృషి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

కాసిపేట, జనవరి 6 : సింగరేణి ఓపెన్ కాస్ట్ నిర్వాసిత గ్రామమైన దుబ్బగూడెం ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పష్టం చేశారు. శనివారం కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామం సింగరేణి ఓసీలో నష్టపోతుండగా పెద్దనపల్లి శివారులో ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేస్తుండగా నూతన కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై శంకుస్థాపన చేశారు. ముందుగా వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ఓసీలో నష్టపోతున్న దుబ్బగూడెం గ్రామస్తులకు అండగా ఉంటామనీ, కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలని, అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు గ్రామస్తులు, నాయకులు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, సహకార చైర్మన్ నీలా రాంచందర్, సర్పంచ్ ధరావత్ దేవి, ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మి, ముత్తె భూమయ్య, గోనెల శ్రీనివాస్, ఆర్అండ్ఆర్ కమిటీ సభ్యులు బూరుగుపల్లి రమేశ్, దుర్గం శ్రీను, బోగె రామకృష్ణ, బిజ్జూరి జయ, సింగరేణి పీవో రమేశ్, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, పలువురు నాయకులు, గ్రామస్తులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బెల్లంపల్లి, జనవరి 6: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బెల్లంపల్లి అధ్యక్షుడు ఆనందచారి, కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చిన్నారికి మందులను అందజేస్తున్న దాతలు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 6 : మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలోని తలసేమియా వ్యాధిగ్రస్తుల చికిత్స సహాయార్థం పట్టణంలోని హెచ్‌డీబీ ఫైనాన్స్ సర్వీసెస్ నిర్వాహకులు శనివారం రూ.10 వేలను ఆర్థిక సహాయాన్ని అందించారు. నెలకు సరిపడా మందులకు సహాయం చేసినట్లు మేనేజర్ నేవెళ్ల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జి వీ మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్.నాగేందర్, కిషన్, ఫైనాన్స్ సర్వీసెస్ సిబ్బంది మల్లేశ్, నిఖిల్, హరిప్రసాద్, రమేశ్, ఐలయ్య, రవితేజ, సాయితేజ, మహేశ్, గణేశ్ బృందం సభ్యులున్నారు.

ఇల్లు దగ్ధం

దండేపల్లి, జనవరి 6 : రెబ్బెన్‌పెల్లికి చెందిన గొల్ల పూర్ణచందర్ పెంకుటిల్లు శనివారం సిలిండర్ లీకై పూర్తిగా దగ్ధమైంది. రూ.3లక్షల నగదు, 2 తులాల బంగారం, బియ్యం, దుస్తులు, వంట సామ గ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆర్థికసాయం.. స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల కల్యాణి–అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు బొప్పిడి మురళి కృష్ణ, కొట్టె శ్రీనివాస్, మల్లేశ్, బండ రాకేశ్, శ్రీనివాస్, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

తెరుచుకోని రేషన్ దుకాణాలు..!

- వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

తెరుచుకోని రేషన్ దుకాణం

జిల్లాలో 423 రేషన్ దుకాణాలున్నాయి. వారమవుతున్నా రేషన్ దుకాణాలు తెరుచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఈ–పాస్ సర్వర్ లాక్ అయ్యే ఉంది. జిల్లాలో మొత్తం ఆరు ఎంఎల్ఎస్ పాయింట్‌లు ఉన్నాయి. ఏ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి కూడా రేషన్ షాపులకు పూర్తి స్థాయిలో బియ్యం సరఫరా కాకపోవడం గమనార్హం జిల్లాలో 2,19,190 కార్డులున్నాయి. 423 రేషన్ దుకాణాల ద్వారా 40,93,210 కిలోలు ప్రజలకు పంపిణీ చేయాల్సి ఉండగా 5,70,398 కిలోలు 423 దుకాణాల్లో నిలువ ఉన్నాయి. మిగతా 35,22,823 కిలోల బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు చేరాల్సి ఉండగా ఇంత వరకు కనీసం 30 శాతం కూడా సరఫరా కాలేదు. సంక్రాంతి పండుగ మరో వారం రోజులు మాత్రమే ఉండగా ఇప్పటికి ఏ ఒక్క రేషన్ లబ్ధిదారుడికి అందలేదు.

-మంచిర్యాల అర్బన్, జనవరి 6

ప్రభుత్వ కార్యక్రమమా..? పార్టీ కార్యక్రమమా..?

ఫ్లెక్సీలో హస్తం గుర్తు, డీసీసీ అధ్యక్షురాలి ఫొటోలు

దండేపల్లి మండలంలోని గూడెం ఎత్తిపోతల పథకం నీటిని తానిమడుగు డెలివరీ పాయింట్ వద్ద శనివారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పూజలు చేసి నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక వద్ద అధికారులు, నాయకులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హస్తం గుర్తు, ఎమ్మెల్యే సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఫొటోలు ఉండడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చేశారని ప్రతిపక్ష నాయకులు, ప్రజలు మండిపడ్డారు.

-దండేపల్లి, జనవరి 6

వాసవీమాతకు కరెన్సీతో అలంకరణ

చెన్నూర్ టౌన్, జనవరి 6 : చెన్నూర్ పట్టణంలోని ఆర్య వైశ్య భవన్‌లో కొలువుదీరిన వాసవీమాత అమ్మవారికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.33,33,333 కరెన్సీతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబం చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. సంఘం సభ్యులు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి వివిధ రకాలుగా పూజలందిస్తున్నారు. ప్రత్యేక రకాల్లో అలంకరిస్తున్నారు. మహిళలు అమ్మవారికి ప్రీతిపాత్రమైన రకరకాలైన నైవేద్యాలు సమర్పిస్తున్నారు. మంగళహారతులు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.

బీసీలకు 50 శాతం కేటాయించాలి

సీసీసీ నస్పూర్, జనవరి 6: నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50శాతం కేటాయించాలని బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీసీసీ కార్నర్ వద్ద బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో బీసీలు 56శాతం ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన విధంగా బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శ్రీపతి రాములు, జైపాల్ సింగ్, అంకం సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి, జనవరి 6: ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అధికారులకు సూచించారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

-ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు

సీసీసీ నస్పూర్, జనవరి 6: అర్హులందరికి కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తెలిపారు. శనివారం సాయంత్రం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తీగల్‌పహాడ్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, కౌన్సిలర్లు సుర్మిళ్ల వేణు, రేగుంట చంద్రశేఖర్, పూదరి కుమార్, మేకల దాసు, బండి పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పాత మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్ , జనవరి 6 : మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాలలో దరఖాస్తులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు స్వీకరించారు.

తాండూర్‌లో..

తాండూర్, జనవరి 6: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లోస్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను శనివారం ఎంపీడీవో, తహసీల్ కార్యలయాల్లో ప్రారంభించారు. ఈ నెల 17లోగా ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. శిక్షణ పొందిన ఆపరేటర్లు వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని కంప్యూటర్లు ఏర్పాటు చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ తెలిపారు. ఈ సెంటర్లను వారు దగ్గర ఉండి పరిశీలించారు.

మంచిర్యాలలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

దరఖాస్తుల స్వీకరణ

మండలంలోని ద్వారకాపూర్‌లో దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ మాసాడి శారద, ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి 6 : మండలంలోని నర్సాపూర్, కొండాపూర్, వందూర్‌గూడ గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి, మండల ప్రత్యేకాధికారి స్వామిరెడ్డి, ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐలు చంద్రమౌళి, భూమన్న, ఎంపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్, జీపీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


మందమర్రిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, జనవరి 6: చెన్నూర్ మండలంలో శనివారంతో ప్రజాపాలన కార్యక్రమం ముగిసిందని చెన్నూర్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఎర్రగుంటపల్లి, చెల్లాయిపేట, తదితర గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఎంపీవో అజ్మత్ అలీ, ఏపీవో గంగా భవానీ, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ట్రాన్స్‌కో ఏఈ భాస్కర్, ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి, దివ్య, సర్పంచ్ డెబ్బ రవీందర్, మడక స్వప్న పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, జనవరి 6: దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చివరి రోజు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రశాంతంగా ముగిసింది. 30వ వార్డు మహ్మద్ ఖాసీం బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి శ్రీనివాస్, కార్యదర్శులు జజ్జీరాల శ్రీధర్, కందుల సత్తయ్య, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 6 : కాసిపేట మండల అన్ని గ్రామాల్లో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను వివరాల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఎంపీడీవో ఎంఏ అలీం పర్యవేక్షించారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 7 : మండలంలోని బంగారు తండా, హాస్టల్‌తండా, రాంపూర్ గ్రామాల్లో ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, డీటీ రామ్మోహన్, ఆర్ఐ భానుచందర్, ఎంఈవో విజయ్‌కుమార్, అక్రముల్లా, లావణ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంచిర్యాల మున్సిపాలిటీలో 30891 దరఖాస్తులు

మంచిర్యాలటౌన్, జనవరి 6: మంచిర్యాల మున్సిపాలిటీలోని 36 వార్డుల పరిధిలో మొత్తం 30891 దరఖాస్తులు అందాయి. ఇందులో ఆరు గ్యారెంటీలకు సంబంధించినవి 29465 కాగా, ఇతర సమస్యలపై 1426 దరఖాస్తులు అందాయి.

లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 6666 దరఖాస్తులు..

లక్షెట్టిపేట, జనవరి 6: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. మొత్తం మున్సిపాలిటీలో 6666 దరఖాస్తులు రాగా అన్ని గ్రామాల నుంచి 10,141దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎమ్మార్వో రాఘవేంద్రరావు, ఎంపీవో ప్రసాద్ తెలిపారు.

క్యాతనపల్లిలో 9021 దరఖాస్తులు

రామకృష్ణాపూర్, జనవరి 6: క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డుల్లో మొత్తం 9021 వచ్చాయని కమిషనర్ తెలిపారు. రేషన్ కార్డుల కోసం 1194 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

జడ్జికి అభినందనలు

న్యాయమూర్తికి మొక్కను అందజేస్తున్న కలెక్టర్

నస్పూర్, జనవరి 6 : జిల్లా న్యాయస్థానంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బోయ శ్రీనివాసులును శనివారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ బదావత్ సంతోష్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం న్యాయమూర్తికి మొక్కను అందజేశారు.

ఎంపీని కలిసిన నాయకులు

ఎంపీ వెంకటేశ్ నేతకానితో బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, జనవరి 6: పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకానిని శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మందమర్రికి చెందిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక సమస్యలతో పాటు బీఆర్ఎస్ పార్టీ స్థితిగతులను ఎంపీ వెంకటేశ్ నేత దృష్టికి తీసుకువెళ్లినట్లు నాయకులు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్, వేల్పుల కిరణ్, పల్లె నర్సింగ్ తదితరులున్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ విడుదల

నస్పూర్, జనవరి 6 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్లను శనివారం డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య విడుదల చేశారు. ఈ నెల 19న పాఠశాల స్థాయిలో 27న మండల స్థాయిలో ఫిబ్రవరి 3న జిల్లా స్థాయిలో 9,10,11 తేదీల్లో రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని 18 మండలాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిష్టయ్య జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, దేవన్న, ఉపేందర్,తదితరులున్నారు.

లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి వినతి

లక్షెట్టిపేట, జనవరి 6: లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్‌పై అవిశ్వాస తీర్మానాని సమావేశం నిర్వహించాలని కోరుతూ కౌన్సిలర్లు శనివారం సాయంత్రం మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. మొత్తం 15వార్డులు ఉండగా సుమారు 10మంది కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి ముందుకు వచ్చి జిల్లా కలెక్టర్‌ను కలిసారు. కలెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్లలో చెల్ల నాగభూషణం, రాందేని వెంకటేశ్ , రాందేని సుజాత, సురేశ్ నాయక్, ఓరుగంటి శ్రీకాంత్, చింత సువర్ణ, గొడిసెల లక్ష్మి, షబానా, ఆఫ్రీన్ సుల్తానా, గడికొప్పుల ఉమాదేవితో పాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షాహెద్ అలీ ఉన్నారు.

సింగరేణి

దేశ వ్యాప్తంగా సింగరేణి సోలార్

- సీఅండ్ఎండీ బలరామ్

శ్రీరాంపూర్, జనవరి 6 : సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సోలార్ రంగంలోనూ విజయవంతంగా అడుగు పెట్టిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా సోలార్ రంగంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఉన్నతాధికారులు, డైరెక్టర్లతో సీఅండ్ఎండీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా సంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల్లో సోలార్ ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో సోలార్ రంగంలోకి అడుగు పెట్టి కమర్షియల్ ప్రాజెక్టులు చేపట్టేందుకు అధ్యయనం చేయాలని, వీలైతే సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టు (జాయింట్ వెంచర్)లు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై త్వరలోనే అధికారుల బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలన్నారు. అదే సమయంలో సింగరేణి కాలరీస్ మొదటి దశలో నిర్దేశించుకున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో మిగిళి ఉన్న 76 మెగావాట్ల ప్లాంట్లను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వివిధ జలాశయాలు. కాలువలపై సోలార్ ప్లాంట్లను ఏర్పాట్లు చేయాలన్నారు. రెండో దశలో కంపెనీ వ్యాప్తంగా 232 మెగావాట్ల ప్లాంట్లను చేపడుతున్నట్లు డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ వివరించారు. ఇందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చెయాలని సీఅండ్ఎండీ బలరామ్ సూచించారు. సింగరేణి థర్మల్ ప్లాంట్ల ఆవరణలో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్లాంట్ టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో 12 శాతం ఇంధన అవసరాలను సింగరేణి థర్మల్ ప్లాంట్ ద్వారా తీర్చగలుగుతున్నామని, ఈ 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో 700 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్ ప్లాంట్ పనులు పురోగతిని ఈ సందర్భంగా సీఅండ్ఎండీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పూర్తి అయిన 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్లతో 852 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని చెప్పారు. 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ద్వారా 60521 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించినట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ఎం) సత్యనారాయణరావు, చీఫ్(ఓఅండ్ఎం) జే ఎన్ సింగ్, జీఎం (సోలార్) జానకీరామ్, జీఎం(సివిల్) సూర్యనారాయణ, చీఫ్ (పవర్) విశ్వనాథరాజు, ఏజీఎం సుధాకర్, కొండా రెడ్డి, శ్రీనివాసులు, కేఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణపై సమీక్ష

మందమర్రి, జనవరి 6: సింగరేణి మందమర్రి ఏరియాలో ఆర్కే 1 గని పాలవాగు సమీపంలో వచ్చే నెల 21 నుం 24వ తేదీ వరకు నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై శనివారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాల అధికారులతో జీఎం ఏ మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్వోటూ జీఎం రాజేశర్వర్ రెడ్డి, అధికారులు రవీందర్, శ్యాంసుందర్, రాజన్న, శ్రీనివాసులు, రామదాసు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీరాంపూర్, జనవరి 6 : శ్రీరాంపూర్ ఏరియా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఆర్కే 5గనిని బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదాతో కలిసి ఆయన సందర్శించారు. ఏఐటీయూసీని గెలిపించడంపై కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పిట్ కార్యదర్శి నర్సింగారావు, విశ్వనాథ్‌రెడ్డి, మల్లేశ్, మధునయ్య పాల్గొన్నారు.